లైట్లు ఏర్పాటు చేయండి

చార్మి నార్, అక్టోబర్ 10 : దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాతనగరంలో ప్రతిష్ఠించే విగ్రహాల మండపాల వద్ద జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని డాక్టర్ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం దక్షిణ మండల జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసిన ప్రతినిధి సభ్యులు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా కొనసాగేందుకు న సహకారం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన జడ్సీ జీహెచ్ఎంసీ, ఎలక్ట్రికల్ ఈఈతో చర్చించి నిర్ణయిస్తామని తెలిపారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి

వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం మెహిదీపట్నం, రేతిబౌలి ప్రాంతాల్లో లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్యతో కలిసి ఏసీపీ పర్యటించారు. ప్రధాన రోడ్లు, చౌరస్తాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఏసీపీ సూచించారు.

- మెహిదీపట్నం, అక్టోబర్ 10

ఎన్నికలు సజావుగా సాగేలా..

గోల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కార్వాన్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొమురయ్య

మెహిదీపట్నం, అక్టోబర్ 10 : ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిపేటట్లుగా రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొమురయ్య అన్నారు. మంగళవారం గోల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆల్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, పోలింగ్ తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, జీహెచ్ ఎంసీ సర్కిల్–13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, తహసీల్దార్ అహల్యారెడ్డి, కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ, కృష్ణదాస్, అనూప్, వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ, జెన్న సుధాకర్ పాల్గొన్నారు.

ఓల్డేజ్‌హోంలో వాటర్ ప్లాంట్

ఫలక్‌నామాలోని ఫాతిమా ఓల్డేజ్ హోం ఆవరణలో ఆల్కలైన్ వాటర్‌ప్లాంట్‌ను న్యాయసేవాధికార సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముసలివాళ్లు ఒంటరివారు కారని, వారి సమస్యలకు న్యాయసేవాధికార సంస్థ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. కేరింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, సంస్థ చైర్‌పర్సన్ ప్రేమావతి మాట్లాడుతూ.. సమస్యలు ఉంటే న్యాయసేవాధికారి కార్యదర్శి రాధికజైస్వాల్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఓల్డేజ్ హోం కార్యదర్శి వాసెఫ్, కో – ఆర్డినేటర్ అబ్దుల్‌వాసె, రజాక్, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

- నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ)

సమస్యల పరిష్కారానికి కృషి

నాంపల్లి, మల్లేపల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మల్లేపల్లి ఎంఐఎం నాయకులు హనీఫ్, వసీం మంగళవారం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి స్థానిక సమస్యలు తెలిపారు. స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

- మెహిదీపట్నం, అక్టోబర్ 10

సీవరేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ అన్నారు. మంగళవారం ఖాదర్‌బాగ్‌లో జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఐఎం ఏరియా ప్రెసిడెంట్ మహ్మద్ షబ్బీర్‌ఖాన్ సీవరేజీ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 10**

ఆసిఫ్‌నగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ మంగళవారం పర్యటించారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జాకీర్ బాక్రీ, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ.మూసా పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, అక్టోబర్ 10

మహిళలకు అండగా ఉంటామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన మహిళలు సునంద, పుష్ప మంగళవారం ఎమ్మెల్యేను టోలిచౌకిలో కలిసి సమస్యలు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతానన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 10**

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

మలక్‌పేట శ్రీకృపా మార్కెట్ హోల్‌సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ లీగ్ సీజన్–3 క్రీడా పోటీల్లో ట్రోఫీతో విజేతలు

మలక్‌పేట, అక్టోబర్ 10 : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మలక్‌పేట ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల అన్నారు. మలక్‌పేట శ్రీకృపా మార్కెట్ హోల్‌సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటి నుంచి ఎనిమిది వరకు అల్మాస్‌గూడలోని మాస్టర్స్ క్రికెట్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ లీగ్ సీజన్ –3 పోటీలు నిర్వహించారు. శ్రీకృపా మార్కెట్ హోల్‌సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా పోటీలు నిర్వహించటం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పోటీల్లో క్రికెట్‌కు ఆరు టీమ్‌లకు కలిపి 90 మంది, 20 మంది చెస్ క్రీడాకారులు, మరో 20 మంది క్యారం క్రీడాకారులు పోటీల్లో పాలుపంచుకోగా, క్రికెట్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో చందన్ చాంప్, శ్రీ వెంకటేశ్వర ట్రెజరర్ కింగ్స్ టీం, క్యారంలో విన్నర్‌గా సుమిత్, రన్నర్‌గా తన్మయిజైన్, చెస్‌లో విజేతగా విజయ్‌జైన్, రన్నర్‌గా మహేశ్ కుమార్ నిలిచారు. విజేతలకు ఎమ్మెల్యే, మార్కెట్ చైర్‌పర్సన్ అనితానాయక్ బహుమతులు ప్రదా నం చేశారు. సమావేశంలో శ్రీకృపా మార్కెట్ హోల్‌సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్, కార్యదర్శి దీపక్ మోడీ, కోశాధికారి పరశు రాం, సంయుక్త కార్యదర్శులు మహేశ్, భాస్కర్, సలహాదారుడు మహేందర్, మాజీ సభ్యులు సురేందర్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

రెండు తలల పాము అప్పగింత

రెండు తలల పాము మంగళవారం సైదాబాద్ వాణీనగర్ కాలనీలో లభ్యమైంది. కాలనీ వాసుల సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు పామును స్వాధీన పర్చుకున్నారు. ఖాళీ ప్రదేశంలో సంచరిస్తుండగా కాలనీ వాసి సత్య ప్రకాశ్‌యాదవ్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. అధికారులు అక్కడికి చేరుకొని పామును ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ సమక్షంలో అటవీశాఖ అధికారులకు అందజేశారు.

- సైదాబాద్, అక్టోబర్ 10

మరమ్మతుల కారణంగా..

సైదాబాద్, అక్టోబర్ 10 : విద్యుత్‌లైన్లలో మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని పలుప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు డీఈఈ హనుమంత్ రెడ్డి తెలిపారు. 11 కేవీ శ్రావణి హాస్పిటల్ ఫీడర్, 11కేవీ సలీంనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆయా ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

జాతీయ ప్రయోజనం అవసరం

సాహిత్యానికి జాతీయ ప్రయోజనం అవసరమని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. జనవికాస సేవా సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షుడు డా.పాండు రంగారావు రచించిన త్వరపడు, పరుగిడు, నిగ్గదీసి అడుగు, ప్రమాదంలో ప్రజాస్వామ్యం, కరోనా నీ సిగదరగ'అను గ్రంథాలను మంగళవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ముఖ్య అతిథి దత్తాత్రేయ ఆవిష్కరించారు. లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రవీందర్,రిటైర్డ్స్ ఐఏఎస్ అధికారి ఎస్.యం.వి.రెడ్డి, సేవా సమితి నాయకులు శ్రీనివాస్ , నరోత్తంరెడ్డి, విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. **- రవీంద్రభారతి, అక్టోబర్ 10**